

వివరాలు మెయిన్‌లో

హెల్మెట్ ధరించినప్పుడే ప్రాణరక్షణ


# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 11 జనవరి , 2026 | పేజీలు : 08


# కన్నతల్లికి ఎంత కష్టం..!!

### 10నెలలుగా గదిలోనే నరకయాతన

### కేసు నమోదు చేసిన పట్టణ పోలీసులు



స్థానికులతో గొడవ పడుతున్న శ్రీనివాసరెడ్డి



**ప్రజాపక్షం/కోదాడ:** నవ మాసాలు మోసి అల్లారు ముద్దుగా పెంచి ఉన్న అస్తిని తెగనమ్మి రెండంతస్తుల భవనం నిర్మించి కొడుకుకు కట్టబెడితే కన్నపేగు బంధాన్ని మర్చి కన్న తల్లిని తన కుమారుడి భార్య కొడుకు, కోడలు చిత్రహింసల పాలు చేసిన అమానవీయ సంఘటన సూర్యాపేట జిల్లాలోని కోదాడ పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా సత్తెనపల్లి ప్రాంతానికి చెందిన ముక్కన శ్రీనివాసరెడ్డి గత పది సంవత్సరాల క్రితం కోదాడలో స్థిరపడి ఖమ్మం జిల్లా ముదిగొండలో గ్రానైట్ వ్యాపారం చేస్తున్నారు. అయితే ప్రభుత్వ ఉపాధ్యాయుడైన ఆయన తండ్రి, తల్లి అన్నపూర్ణమ్మ తమ సొంత గ్రామంలోని ఆస్తులను అమ్మి రెండు కోట్ల రూపాయలతో కోదాడలో కడుపుతీపితో కొడుకు శ్రీనివాసరెడ్డికి రెండు అంతస్తుల భవనం నిర్మించి ఇచ్చారు. అయితే రెండు సంవత్సరాల క్రితం భర్త చనిపోవడంతో అన్నపూర్ణమ్మ కొడుకు వద్దే జీవనం సాగిస్తుంది. ఈ పరిణామంలో తన కుటుంబానికి తల్లి అన్నపూర్ణమ్మ చేతబడి చేయించిందని భార్య కొడుకు, కోడలు భూత వైద్యున్ని పిలిచి పూజలు చేయిస్తున్నారు. అన్నపూర్ణమే చేతబడి చేయించిందని శ్రీనివాసరెడ్డి భార్య, కొడుకు, కోడలు పది నెలల నుండి ముసలమ్మను ఓ గదిలో బందించి చిత్రహింసలు పెడుతున్నారు. దీంతో పాటు ప్రతి రోజు కిటికి నుండి అన్నం పెట్టేవారు. ఈ పరిస్థితిలో శనివారం సదరు ఇంటి గది కిటికి నుంచి కేకలు వినపడటంతో స్థానికులు గమనించారు. తీరా వెళ్లి చూడగా అన్నపూర్ణమ్మ ఆవేదనతో ప్రతి రోజు కోడలు, మనువడు, మనవరాలు నరకయాతన చూపిస్తున్నారని, చిత్రహింసలు పెడుతున్నారని రక్షించండి అని వేడుకుంది. ఇది గమనించిన ఆమె కోడలు, మనవడు, మనువరాలు తమ ఇంట్లోకి రావడానికి వీలులేదని అడ్డుపడటంతో స్థానికులు వారితో కొద్దిసేపు వాదన పెట్టుకోవడంతో చేసేదిలేక స్థానికులు పోలీసులకు ఫోన్ చేశారు. శ్రీనివాసరెడ్డి ఆయన కొడుకు,కోడలు, భార్యపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా గత పదినెలల నుండి చేతబడి నేపంతో తనను కోడలు, మనవడు, మనవరాలు చిత్రహింసలు పెడుతున్నారని తనకు నెలవారి వచ్చే 38వేల పెన్షన్ వాళ్లే తీసుకుంటున్నారని విలేకరుల ఎదుట అన్నపూర్ణమ్మ కన్నీంటి పర్యంతమైంది. వారి నుండి తనను కాపాడాలని వేడుకోవడంతో స్థానికులు కంటతడి పెట్టారు.

# వాహనాల రద్దీ పర్యవేక్షణ

### సంక్రాంతి పండుగ వాహనాల రద్దీ దృష్ట్యా వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి

### ఎస్‌పి నరసింహ్మా



**ప్రజాపక్షం/సూర్యాపేట :** సంక్రాంతి పండుగ సందర్భంగా జాతీయ రహదారి 65పై సూర్యాపేట పట్టణ పరిధి ఎఫ్‌సిఐ గోదాం వద్ద వాహనాల రద్దీని జిల్లా ఎస్‌పి కె నరసింహ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రోన్ కెమెరాతో రహదారిపై వాహనాల యొక్క వేగాన్ని రద్దీని పర్యవేక్షణ చేయడం జరిగింది. పండుగకు వెళ్లే వాహనదారులు, ప్రజలు సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని సంతోషంగా పండుగ జరుపుకోవాలని తెలుపుతూ పుష్పాలు అందించి సూచనలు చేశారు. వాహనాల రద్దీని డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ఆంధ్ర ప్రాంతానికి వెళ్లే వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది, వాహనదారులు అత్యంత అప్రమత్తంగా వాహనాలు నడపాలని అన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపవద్దు, నిద్ర మత్తులో వాహనాలు నడపవద్దని సూచించారు. దూర ప్రయాణం వల్ల అలసిపోవడం, నిద్రమత్తు కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. అత్యవసర సమయంలో రహదారుల అధికారులను లేదా డయల్ 100కు ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు. రోడ్డు పక్కన అనధికారికంగా ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుపవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డిఎస్‌పి ప్రసన్నకుమార్, సూర్యాపేట టౌన్ సిఐ వెంకటయ్య, ఎస్‌ఐ పాల్గొన్నారు.





## హైవే పై ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు

### డ్రోన్ కెమెరాలతో ట్రాఫిక్ పరిస్థితిని నిరంతర పర్యవేక్షణ : ఎస్‌పి శరత్ చంద్ర పవార్

**ప్రజాపక్షం/నల్లగొండ :** సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికులు, పర్యాటకుల రాకపోకలతో నేషనల్ హైవే రహదారులపై ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ఎలాంటి అవాంతరాలు కలగకుండా జిల్లా పోలీస్ శాఖ సమగ్ర కార్యాచరణ అమలు చేస్తోందని జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవార్ జిల్లా పరిధిలోని నేషనల్ హైవే వెంబడి ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు అదనపు ట్రాఫిక్ పోలీసులు,క్యూఆర్‌టీ బృందాలు,హైవే పెట్రోలింగ్ వాహనాలను మోహరించామని తెలిపారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలు,జంక్షన్లు,టోల్ ప్లాజాలు,దాబాలు, హోటళ్ల వద్ద ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేశారు. నేషనల్ హైవే పై ట్రాఫిక్ పరిస్థితిని రియల్ టైమ్‌లో పర్యవేక్షించేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. డ్రోన్ల ద్వారా రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గు ర్తించి, అక్కడికి వెంటనే ట్రాఫిక్ సిబ్బందిని పంపి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ పార్కింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, రోడ్డుపై వాహనా లు నిలిపి వేయడం వంటి ఉల్లంఘనలను డ్రోన్ పర్యవేక్షణ ద్వారా గుర్తించి త క్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.భారీ వాహనాల రాకపోకలను సమయానుసారం నియంత్రించడం, అవసరమైన చోట ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేయడం, వాహనాలు చెడిపోతే వెంటనే రోడ్డుపై నుంచి తొలగించేందుకు క్రేన్‌లు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారు, అతివేగంగా డ్రైవింగ్ చేసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మాదాపూర్ శివారులో గుప్త నిధుల తవ్వకాల కలకలం



వివరాలు మెయిన్‌లో



## బిసి రిజర్వేషన్లపై మభ్యపెడుతున్న ప్రభుత్వం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో బీసీలను రిజర్వేషన్ల కల్పన పేరుతో మభ్యపెట్టి మోసగిస్తున్నారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులుగౌడ్ ఆరోపించారు. శనివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో, పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి అమలు చేయకుండా ప్రభుత్వం బీసీలను మోసం చేస్తుందన్నారు. మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించకుండా నిర్వహిస్తే ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. బీసీ సమాజమంతా ఏకమై రిజర్వేషన్ల పరిణామాలపై ఉమ్మడి నిర్ణయం తీసుకోకపోతే బీసీ మనుగడకే ముప్పు వస్తుందన్నారు. కార్యక్రమంలో శిరసవాడ నరసింహా, పెరికిటి వెంకటాచారి, సతీష్‌కుమార్, రామరాజుయాదవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు సన్మానం



**ప్రజాపక్షం/అర్వపల్లి :** జాజిరెడ్డిగూడెం మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన అర్వపల్లి, జాజిరెడ్డిగూడెం, డి.కొత్తపల్లి గ్రామాల సర్పంచులు చిల్లంచర్ల విద్యాసాగర్, బింగి కృష్ణ, దోమలపల్లి సంధ్య గోవర్ధన్‌లను శనివారం అర్వపల్లి వర్తక వాణిజ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీయోగానంద లక్ష్మి నృసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కొప్పోజు సతీష్, బైరిక శ్రీనివాస్, బైరబోయిన మహారాజు, మామిడాల రాజలింగం, జిన్నా శ్రీనివాస్, కుంకుడుపాల రవీందర్, గుగ్గిళ్ల వేణు, ఏ వేణు, కుంభం వెంకన్న, వెంకన్న పాల్గొన్నారు.

## ‘జయ’ ఒలంపియాడ్‌లో సంక్రాంతి సంబురాలు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** జయ ఒలంపియాడ్ పాఠశాలలో శనివారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో పాఠశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని, పాఠశాల ప్రాంగణాన్ని రంగు రంగుల ముగ్గులతో అలంకరించారు. పోటీలో దాదాపు 500 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. పోటీ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జయవేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు మాట్లాడుతూ విద్యార్థులు చదువు, ఆటపాటలే కాకుండా సంస్కృతి సాంప్రదాయాలు, పండుగల విశిష్టతల గురించి తెలుసుకొనుటకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు.



## మిర్యాలగూడను జిల్లాగా చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న జిల్లాల పునర్ వ్యవస్థీకరణలో మిర్యాలగూడకు ప్రాధాన్యత ఇచ్చి మిర్యాలగూడను కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని జిల్లా సాధన సమితి స్టీరింగ్ సభ్యులు, సామాజికవేత్త డాక్టర్ రాజు, మారం శ్రీనివాస్, మాలోతు దశరద్‌నాయక్‌లు కోరారు. శనివారం మిర్యాలగూడలోని అమరవీరుల స్థూపం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాల ఏర్పాటు ప్రక్రియలో మిర్యాలగూడ జిల్లా చేయాల్సి ఉన్నప్పటికీ రాజకీయ ప్రాధాన్యం దృష్ట్యా మిర్యాలగూడ జిల్లా రాకుండా అడ్డుకున్నారని అన్నారు. జిల్లా ఏర్పాటులో గతంలో జరిగిన తప్పిదాలను సవరించి అన్ని వనరులు, అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లాగా చేయాలని కోరారు. జిల్లా సాధన నోసం గతంలో మిర్యాలగూడ, నాగార్జునసాగర్, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో వివిధ రూపాల్లో ఆందోళనలు చేసినట్లు చెప్పారు. ఉద్యమ సమయంలో రాజకీయ పార్టీల నాయకులు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు కోసం హామి ఇచ్చారని వాటిని నెరవేర్చాలని కోరారు. జిల్లా ఏర్పాటు ఉద్యమానికి పూర్తి మద్దతు, సంఘీభావం తెలుపుతున్నట్లు సీపీఐ సూర్యాపేట కార్యవర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయనాయుడు తెలిపారు. జిల్లా సాధన కోసం జరిగే ఉద్యమాల్లో పాల్గొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా సాధన సమితి నాయకులు, రాపోల పరమేష్, ఖాజా హమీదొద్దిన్, రంగా శ్రీనివాస్, పుప్పాల యాదగిరి, మట్టయ్య, నాణిక్యనాయక్, మక్లానాయక్, జయరాజు, తిరుపతయ్య, పరికె భరత్, కామరాజు వెంకట్ పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఫుట్ బాల్ జట్టు కెప్టెన్‌గా తేజు!



**ప్రజాపక్షం/హాలియా:** తెలంగాణ రాష్ట్ర ఫుట్ బాల్ జట్టుకు కెప్టెన్ గా చింతలచెరువు తేజు ఎంపికయ్యాడు. ఈనెల 12 నుంచి 16 తేదీ వరకు హర్యానా రాష్ట్రం పానిపట్ లో జరిగే అండర్ 17 (ఎస్.జీ.ఎఫ్) 69వ జాతీయ స్థాయి ఫుట్ బాల్ పోటీలలో పాల్గొనే తెలంగాణ జట్టుకు తేజు సారథ్యం వహించనున్నాడు. నల్గొండ జిల్లా హాలియా పట్టణానికి చెందిన చింతలచెరువు తేజు తెలంగాణ రాష్ట్ర జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత నవంబర్ నెలలో నల్గొండలో జరిగిన అండర్ 17 69వ రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టు నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన తేజు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. అనంతరం తెలంగాణ జట్టుకు సారథ్యం వహించే అవకాశం రావడం పట్ల ఎస్ జి ఎఫ్ జిల్లా సెక్రెటరీ విమల, సీనియర్ పీడీ జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి గిరిబాబు, తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బాల్ అకాడమీ కోచ్ లింగ నాయక్ పలువురు తేజుకు అభినందనలు తెలిపారు.

## వరి మొక్క బతకాలంటే మెరుపులు...చీరలు కట్టాల్సిందే.!



**ప్రజాపక్షం/హాలియా:** నాటేసిన వరి మొక్క బతకాలంటే పొలం చుట్టు మెరుపుల వైర్లు, సిల్క్ చీరలు కట్టాల్సిందే మరి. ఇదేంటి మొక్క బతకాలంటే నీరు కదా కావాలి ఈ చీరలు.. మెరుపులు ఏంటి? అనుకుంటున్నారు కదూ..అవునండి నేను చెప్పింది నిజమే! ఎందుకో మీరే చదవండి... రబీలో సాగుచేసిన వరి పంట మొక్కలను వలస వచ్చిన కొన్ని రకాల కొంగ జాతులు పీక్కు తింటున్నాయి. నాటు వేసిన నెల రోజుల వరకు వీటి బాధలు తట్టుకోలేక రైతులు రకరకాల ఎత్తుగడలు వేస్తున్నారు. వీటిలో మెరుపు తీగలు, సిల్కు చీరలు సూర్యుడి తాకిడికి కదిలినట్టుగా కనిపిస్తూ ఉండడంతో ఈ కొంగలు మడిలోకి దిగాలంటే జంకుతున్నాయి. గతంలో పంటను బతికించుకోవాలంటే పటాసులను వాడే రైతులు కొత్త పందాలను ఎంచుకుంటున్నారు. చిన్న గాలి తాకిడికి రెపరెపలాడుతూ కళ్ళకు బైర్లు కమ్మే విధంగా ఉంటున్న ఈ మెరుపు తీగలు, సిల్క్ చీరలు కొంగలను భయభ్రాంతులకు గురి గురిచేస్తూ ఉన్నాయి. ఇలా ఒక నెల రోజులపాటు పంటను కాపాడుకుంటే ఇక మొక్క బతికిన తర్వాత కొంగలు వాటి దరి చేరడం లేదు.దీంతో రైతులు కాసింత ఊపిరి పీల్చుకుంటున్నారు. ఏదేమైనా పంట చేతి కందే వరకు రై తులు ఇలాంటి ఇబ్బందులు ఎన్నో దాటాల్సి వస్తుంది.

## కల్యాణలక్ష్మి, సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 207 మంది లబ్ధిదారులకు చెందిన రూ.21,23,316.00ల కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అదేవిధంగా సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు 397 మంది లబ్ధిదారులకు రూ.1,28,22,000లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్‌రెడ్డి, దొరకుంట సర్పంచ్ పాలకి సురేష్, తొగర్రాయి, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.



## గ్రామాన్ని అభివృద్ధిలో నడిపించడమే ధ్యేయం

**ప్రజాపక్షం/మునగాల:** ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధిలో పథంలో నడిపించడమే నాధ్యేయమని సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అన్నారు. శనివారం గ్రామంలోని వివిధ వార్డులో వెలగని వీధి దీపాల స్థానంలో కొత్తగా వీధిలైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతే కాకుండా సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి గ్రామంలో పాఠశాలలను, దేవాలయాన్ని శుభ్రం చేసి, డ్రైనేజీ పూడిక తీత, డ్రైనేజీ వెంట బ్లీచింగ్ పౌడర్, రహదారుల వెంట కంపచెట్లను తొలగించినట్లు తెలిపారు. గ్రామంలో నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూస్తున్నానని అన్నారు.





## కబడ్డీ యూనిఫాం బహుకరణ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఒంగోలులో జరగబోయే మోడరన్ జాతీయ కబడ్డీ తెలంగాణ రాష్ట్ర క్రీడాకారుల టీమ్‌కు సంగాని అనంతరాములు జ్ఞాపకార్థం వారి కుమారుడు సంగాని రజినీ కాంత్ సంగాని వెంచర్ తరపున గ్లోబల్ మున్నూరుకాపు అసోసియేషన్ కన్వీనర్ క్రీడాకారులకు కబడ్డీ యూనిఫామ్‌ను బహుకరించారు. వారు జాతీయ మోడరన్ కబడ్డీ అసోసియేషన్‌కు సెలెక్టు కావడంపై అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కుంభం రాంరెడ్డి, వ్యవస్థాపకులు మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పటేల్ నరసింహారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రాజు రామస్వామి, రమేష్ నాయుడు, రామసాని శ్రీనివాస్ నాయుడు, మాదంశెట్టి వీరన్న, రిటైర్డ్ పిడి దయాకర్ రెడ్డి, రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు



**ప్రజాపక్షం/ఆత్మకూరు(యం):** గ్రామీణ క్రీడాకారులు రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. మండలంలోని పుల్లాయిగూడెం గ్రామంలో తడిసిన విమలమ్మ ఫౌండేషన్ చైర్మన్ బిజెపి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను గ్రామ సర్పంచ్ రామలింగయ్యతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కాశీనాథ్, మత్స్యగిరి, జిల్లా నాయకులు బొట్టు అబ్బయ్య, ఇంద్రారెడ్డి, సత్యనారాయణ, పాండు రంగారెడ్డి, భువనగిరి పార్లమెంట్ సోషల్ మీడియా కో కన్వీనర్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం శివారులోని రాయగిరి గ్రామంలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంపటి శ్రీనివాస్ నిర్వహించిన పలు కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, విద్యార్థినిలు అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగవల్లిక, అంత్యాక్షరి, క్విజ్ పోటీలతో పాటు భోగి మంటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ఏ.ప్రభాకర్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ పి.గోవర్ధన్ రెడ్డి, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరిత, ఏవో సునీత, డాక్టర్ మోహిని, ఇస్మాయిల్, అనిత, రాజీవ్, ప్రియాంక, అమర్నాథ్ నాగరాజు, శైలజ, శ్వేతా అమూల్య, పారిజాత, అహమ్మద్, మహేష్, ఉమ, రవీందర్, కృష్ణా, విద్యార్థులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు కల్వకుంట్ల ఉపేందర్ రెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, బీర్ల ఫౌండేషన్ కో ఆర్డినేటర్ బత్తిని ఉప్పలయ్య గౌడ్ పాల్గొన్నారు.



## చైనా మాంజా అమ్మితే చర్యలు

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** సంక్రాంతి పండుగ వేళ పర్యావరణానికి, పక్షులకు హాని కలిగించే నిషేధిత చైనా మాంజాను కలిగిన గాలి పటాలను విక్రయిస్తే అట్టి దుకాణదారులపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు. శనివారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా మండల కేంద్రంలోని పలు దుకాణలలో తనిఖీలు చేసి చైనా మాంజాను విక్రయిస్తున్న దుకాణదారులపై కేసులు నమోదు చేశారు. ఈ చైనా మాంజాలు ప్రమాదకరమైనవని, విటిని ఎవ్వరు క్రయ విక్రయాలు చేయకూడదని, ఎవరైన ప్రభుత్వ నిబందనలు ఉల్లంఘిస్తే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలములోని ఖుద బాక్షి,బాక్సపల్లి లో రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే జీ పూజాత కరపత్రాన్ని శనివారం ఆవిష్కరించారు.ఈసందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ లేబర్ కోడ్స్,విద్యుత్తు సంస్కరణ రద్దు కోరుతూ ఈనెల 18,వరకు సాగే ఈజాతాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.దేశవ్యాప్త పోరాటంలో కార్మికులు రైతులు,పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈకార్య క్రమంలో వ్యవసాయ కార్మికులు,రైతులు పాల్గొన్నారు.

## కార్మి-కర్షక హక్కుల కోసం జీపు జాత

**ప్రజాపక్షం/నకిరేకల్:** బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మికకర్షక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 11,12 తేదీల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో జీపు జాతతో ప్రచారం జరగనుందని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందాల ప్రమీల తెలిపారు.శనివారం నకిరే కల్ పట్టణంలో ఎన్ఆర్ భవన్‌లో సిపిఎం మండల కమిటీ సమావేశం వంటెపాక కృష్ణ అధ్యక్షతన నిర్వ హించారు.ఈసమావేశంలో పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్,టౌన్ కార్యదర్శి ఒంటెపాక వెంకటేశ్వర్లు,మండల కమిటీ సభ్యులు ఆకుల భాస్కర్, ఎరకలి అంజయ్య,బొడ్డుపల్లి లక్ష్మీనరసయ్య,రోజా ఇందిరా,గింజల లక్ష్మి,జిల్లా ఉపేందర్ పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత భర్త శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా శనివారం ఎమ్మెల్యే వేముల వీరేశం శాలువాతో సత్క రించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈకార్య క్రమంలో పన్నాలరాఘవరెడ్డి ,మురారిశెట్టి కృష్ణమూర్తి, లింగాల వెంకన్న,గాదగోని కొండయ్య, బానోతువెం కన్న,కోండి వెంకన్న గౌడ్,నరెందర్ ఉన్నారు.

## నార్కట్‌పల్లి ఎస్ఐగా విష్ణు




**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విష్ణుమూర్తి శని వారం స్థానిక పోలీస్ స్టేష న్‌లో బాధ్యతలు స్వీకరిం చారు. ఇప్పటి వరకు ఎస్ఐ గా విధులు నిర్వహించిన డి. క్రాంతికుమార్ ఎస్‌పి ఆదే శాల మేరకు విఆర్‌కు అటాచ్ అయ్యారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ విష్ణు మండలంలో శాంతి భద్రతలను కాపాడుతూ అసాంఘిక కార్యకలాపాకు తావు లేకుండా చర్యలు చేపడుతామన్నారు.

## సిపిఐ సర్పంచ్‌లను సన్మానించిన న్యాయవాదులు



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గరిడేపల్లి మండలంలోని గానుగబండ, రంగాపురం గ్రామాల్లో సిపిఐ పార్టీ నుండి పోటీ చేసి గ్రామ పంచాయతీ సర్పంచులుగా ఎన్నికైన కడియాల పద్మ, కట్టా కళ్యాణి లను హుజూ ర్‌నగర్ కోర్టు న్యాయవాదులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెనగాని యాదగిరి మాట్లాడుతూ ప్రజలు మీ మీద నమ్మకంతో గ్రామ పంచాయతీ సర్పంచులుగా, వార్డు సభ్యులుగా ఎన్నుకున్నారని, వారి నమ్మకాన్ని నిలబెట్టే విధంగా గ్రామాలను అభి వృద్ధి పదంలో నడిపించాలని, గ్రామ ప్రజల సమస్య లను రాజకీయాలకు అతీతంగా పరిష్కరించి, ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వట్టికూటి అంజయ్య, ఆర్వీ రమణా రెడ్డి, సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, కుందురు వెంకటరెడ్డి, తిరగమళ్ల కిరణ్, అంబటి వెంకటరెడ్డి, వెశాల అంజనేయులు, చెవ్వా వెంకన్న, మామిడి శ్రీను, షేక్ నబీసాహెబ్, ఆంజనేయులు, గోవిందు పాల్గొన్నారు.

## గ్రామీణ అభివృద్ధికి సరికొత్త అధ్యాయం జి రామ్ జి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** గ్రామీణ అభివృ ద్ధికి సరికొత్త అధ్యాయం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపె ట్టిన జి రామ్ జి పథకమని మాజీ ఎంపీ, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. బిజెపి చేనేత సెల్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల రుణమాఫీ అమలు, చేనేత సమస్యలను పరిష్కరించనందుకు నిరసనగా పట్టణ కేంద్రంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద కేంద్రం తలపెట్టిన రిలే నిరాహార దీక్ష సందర్భంగా శనివారం ఆయన దీక్ష శిబిరాన్ని సంద ర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేంను అభివృద్ధిని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమ ర్శించారు. వ్యవసాయం తర్వాత అత్యధికంగా ఆధా రపడి జీవించే పరిశ్రమ చేనేత రంగమని దానిపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి కుల వృత్తులకు చేయూతనందించాలని, నిధులను వెంటనే విడుదల చేసి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. రాష్ట్ర ఓబీసీ అధ్య క్షులు ఆనంద్ గౌడ్, జిల్లా అధ్యక్షులు అశోక్, జిల్లా చేనేత సెల్ అధ్యక్షుడు గంజి బసవలింగం, బిజెపి మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర నాయకులు సురకంటి రంగారెడ్డి, పడమటి జగన్మోహన్ రెడ్డి, ఏలే చంద్రశేఖర్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, బిజెపి పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్ పాల్గొన్నారు.

## నేషనల్ హైవేపై ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** సంక్రాంతి పండుగ నేప థ్యంలో నేషనల్ హైవేపై పెరగనున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగినజాగ్రత్తలుతీసుకోవా లని నల్గొండ అడిషనల్ ఎస్‌పి జి.రమేష్ సూచిం చారు.శనివారం నకిరేకల్ పోలీస్ స్టేషన్లో కట్టం గూర్, నకిరేకల్, కేతపల్లి మండలాల పరిధిలోని విజ యవాహైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న హోటళ్లు, దాబాల యజమానులతో ఆయన ప్రత్యేకస మావేశంనిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాబాల వద్ద వాహనాలను రోడ్డుపై పార్కింగ్ చేయకుండా చూడాలని, రోడ్డుపైకి వాహ నాలు అకస్మాత్తుగా రాకుండా సిబ్బందిని నియమిం చుకుని ట్రాఫిక్ నియంత్రించాలని ఆయన ఆదేశిం చారు.హైవేపై ప్రమాదాలు జరగకుండా యజమా నులు అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు ఉల్లం ఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.హోటళ్లు, దాబాల్లో టాయిలెట్లు శుభ్రంగా ఉంచాలని, ప్రయాణి కులకు ఇచ్చే ఆహారం నాణ్యంగా,హైజినిక్ గా ఉండా లని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో నకిరేకల్,శాలి గౌరారం సిఐలు వెంకటేష్ గౌడ్,కె.కొండల్ రెడ్డి, ఎస్ఐ లు వీరబాబు,గడగోజు కృష్ణమాచారి,పోలీస్ సిబ్బంది,హోటల్ యజమానులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు పార్మర్ రిజిస్టేషన్ చేసుకోవాలి



**ప్రజాపక్షం/పాలకవీడు:** పట్టాదార్ పాస్ పుసక్తం ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్టేషన్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలం లోని గునుగుంట్లపాలెం గ్రామంలో రైతు వేదికలో ఫార్మర్ రిజిస్టేషన్ కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడారు. ఫార్మర్ రిజి స్టేషన్ చేసుకోవడం వల్ల కేంద్ర, రాష్ట్ర వ్యవ సాయ పథకాల లబ్ధి సులభంగా పొంద వచ్చు. పిఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడి తప్పని సరి, భీమా, సబ్సీడీలు, రుణాలు, ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయని, ఒకే ఐడితో లబ్ధినేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తుందని, స్పష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయని, ఫార్మర్ రిజిస్ట్రికి అవసరమైన పత్రాలు ఆధార్‌కార్డు, పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ లింక్‌యిన మొబైల్ నెంబర్ తప్పని సరిగా అవసరమన్నారు. మీ దగ్గరలోని మీసేవ కేంద్రంలో గాని, వ్యవసాయ విస్తరణ అధికారితో నమోదు చేసు కోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి బి.కళ్యాణ్‌చక్రవర్తి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.



## ప్రాజెక్టు పనులను అడ్డగింత

**ప్రజాపక్షం/మర్రిగూడ:** శివన్న గూడెం రిజర్వాయర్ ప్రాజెక్టు పరి ధిలోని ముంపు గ్రామాలైన నర్సిరెడ్డిగూడెం బాధితులు శనివారం పనులు జరగకుండా అడ్డుకున్నారు.ముందస్తుగా నోటీసులు ఇవ్వ కుండానే ఇల్లు ఖాళీ చేయించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ధర్నా చేపట్టారు.మాకు న్యాయం జరిగే వరకూ పనులు జరగనివ్వమని హెచ్చరికలు జారీచేశారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/పాలకవీడు:** భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం తనవంతు కృషి చేస్తున్నానని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ధానావత్ నెహ్రూ అన్నారు. శనివారం మండల పరిధిలోని మిగడంపహడ్ తండాలో సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల్ఫేర్ బోర్డు నిధులను వెంటనే విడుదల చేసి, పెండింగ్‌లో ఉన్న క్లయిమ్‌లను పరిష్కరించే విధంగా స్పష్ట మైన మార్గదర్శకాలు ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రూపావత్ ఏడుకొం డలు, ఎస్‌కె మౌలాలి, రుతమ్మ, కోటేశ్వరరావు, గోపాల్, కపూర్య, సర్పంచ్ భూక్య చందు, ఉప సర్పంచ్ భూక్య సక్రు పాల్గొన్నారు.

## పల్లె గడపకే సరుకుల బండి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఒకప్పుడు కుటుంబానికి నెల రోజుల పాటు కావాల్సిన సరుకుల కోసం పట్టణాల బాట పట్టాల్సి వచ్చేది. నేడు కాలం మారింది. మీ వాడకు వచ్చింది.. మీ పల్లెకు చేరింది.. మీ ఇంటి ముందే ఆగింది! సరుకుల బండి.అన్నం వండేందుకు కావా ల్సిన బియ్యం,పప్పులు మొదలు ఇంటి అవసరాల వరకూ అన్నీ ఒక్క చోటే అందుబాటులోకి వస్తున్నాయి. బియ్యం, గోధుమలు, పెసరపప్పు,కందిపప్పు,శనగపప్పు,నూనె,పంచదార, ఉప్పు, మిరప కాయలు,పసుపు,జీలకర్ర,ఆవాలు,ధనియాలు,గరం మసాలాలు, చింతపండు,అల్లం పేస్ట్,శెనగలు, పల్లీలు వంటి వంట సామాగ్రితో పాటు బిస్కెట్లు,చాక్లెట్లు, ప్లాస్టిక్ సమాను బట్టలు చీరలు, డ్రెస్సులు, స్నాక్స్ కూడా సరుకుల బండిలో దర్శనమిస్తున్నాయి.ఇంటి అవస రాలైన సబ్బులు, సర్ఫ్, షాంపూ సాచెట్లు,టూత్‌పేస్ట్,అగ్గిపెట్టెలు, దీ పాల నూనె,వంటి దైనందిన వస్తువులూ అందుబాటులో ఉన్నాయి.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన కోయ గూర మల్లయ్యగౌడ్ ఇటీ వల మృతిచెందారు. శని వారం మల్లయ్యగౌడ్ దశది నకర్మ నిర్వహించగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి గ్రామానికి చేరు కొని మల్లయ్యగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట లక్కాృపురం, పల్లివాడ గ్రామాల సర్పంచ్‌లు పులిపలుపుల వీరస్వామి, కంభంపాటి శ్రీని వాస్, మాజీ సర్పంచ్ బత్తుల శంకరయ్యపాల్గొన్నారు.



## చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/చండూరు:** మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్‌గోపాల్‌రెడ్డి సహకారంతో మండల పరిధిలోని బంగారిగడ్డ గ్రామానికి చెందిన సుంకరి కళ్యాణికి 27వేల 500, పెద్దగోని సింసింద్రికి 34వేలు ,అనిమల్ల అండాలుకు34వేలు ,సుంకరి ఎట్టమ్మకు 28వేలు మంజూరైన మొత్తం ఒక లక్ష 47వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం బంగారిగడ్డ గ్రామంలో లబ్ధిదారులకు కాంగ్రేస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ మాజీ కార్య దర్శి ఇరిగి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి నర్సింహ్మా, సుంకరి శివనారి పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకోవాలని మండల వ్యవ సాయాధికారి సైదానాయక్ అన్నారు. వెంకటాద్రి పాలెం, శ్రీనివాస్‌నగర్, తుంగపాడు, మిర్యాలగూడ రైతులకు శనివారం పీఎం కిసాన్ ఫార్మర్ రిజిస్ట్రీపై అవ గాహన సదస్సులు ఆయా రైతు వేదికల్లో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అందించే పథకాలు ఇకపై ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఆధారంగా అమలు చేయబడుతాయని అన్నారు. కార్యక్రమంలో ఏఈవో షఫి పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే లక్ష్యం



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని రాజ్యానాయక్ తండా స్థానిక సర్పంచ్ బుజ్జి చందులాల్ గ్రామపంచా యతీ పరిధిలోని రత్య తండా,మురికి తండా,బాల్య తండ,నడిమి తండాలోని త్రాగునీటి,వీధిలైట్లు,గత సంవత్సరం నుంచి కొరత ఉండడంతో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం అన్నితండాలలో వీధిలైట్లు ఏర్పాటు చేయడం జరిగింది.సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.

## విరాళం అందజేత

**ప్రజాపక్షం/మొటకొండూర్ :** మోటకొండూరు మండలం నాంచారిపేట (తుంబాయి) మల్లికార్జున స్వామి, బ్రమరాంబిక అమ్మవార్ల కళ్యాణ మహోత్సవా నికి, గుడి నిర్మాణానికి తుంబాయి గ్రామస్తులకు కంది శశిధర్ రెడ్డి పౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి రూ.20,116 విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కంది అనిల్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ శ్వేతా రెడ్డి, తారారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.





# ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ ఉద్యమకా రుల సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేసి ఉద్యమకారు లకు నెలకు రూ.25 వేల పెన్షన్ ఇవ్వాలని బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వ ర్యంలో శనివారం జిల్లా కలెక్టరేట్ ఎదుట దీక్ష చేప ట్టారు.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై దీక్షను ప్రారంభించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుప రిచి ఉద్యమకారులకు 250 గజాల ఇళ్ల స్థలాలు కేటా యించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈమధ్య కాలంలో అనేకమంది ఉద్యమకారులు చని పోయినప్పుడు కనీసమైన స్పందన ప్రభుత్వాలకు లేక పోవడం అన్యాయ మన్నారు.ఫ్యూచర్ సిటీ గురించి 24 గంటలు ఆలోచన చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వా నికి తెలంగాణ ఫీచర్ గురించి తెలంగాణ ఫీచర్ పునాది అయిన తెలంగాణ ఉద్యమకారుల గురించి ఆలోచన చేయడానికి ఒక్క క్షణం సమయం దొర కడం లేదా? అని ప్రశ్నించారు.సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు 20 కేటాయించి, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు.ఈ కార్య క్రమంలో టియు ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కే శ్రీని వాస్,కార్యదర్శి అద్దంకి రవీందర్,రాష్ట్ర ఉపాధ్య క్షుడు దాసరి వెంకన్న, జిల్లా కన్వీనర్ అప్పల మధు,జోగు వెంకన్న,చాంద్ పాషా,చింత స్వామి, మారం శ్రీనివాస్ తదితరులున్నారు.

# 24 గంటల్లో హామీని నెరవేర్చిన ఈఎల్ వి భాస్కర్ ఫౌండేషన్



**ప్రజాపక్షం/నాంపల్లి:** ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఇచ్చిన హామీని 24 గంటల్లోనే పూర్తి చేసి తన మాటను నిలబెట్టుకున్న ఈఎల్ వి ఫౌండే షన్ చైర్మన్ ఈ ఎల్ వి భాస్కర్ శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరి గిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న నీటి ఎద్దడి సమస్యను కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు,విద్యార్థులు భాస్కర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఒక్క రోజులోనే మీ సమస్యను పరిష్కరిస్తానని విద్యార్థులకు ఇచ్చిన హామీలో భాగంగా మండలానికి శనివారం బోరు బండిని పంపించి కళాశాలలో 300 ఫీట్ల మేర బోరును వేయించారు.నీరు సమృద్ధిగా నీళ్లు పడటంతో కళా శాల సిబ్బంది, ఫౌండేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.కళాశాల ప్రిన్సిపల్ మోహన్ రావు,అధ్యాప కుల బృందం విద్యార్థులు ఈఎల్ వి భాస్కర్ ఫౌండేష న్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండే షన్ సభ్యులు దామెర సహదేవ్,పానగంటి మహేష్ గౌడ్,తల్లోజు ప్రవీణ్ ,నలిమెల నరేష్,కళాశాల అధ్యా పకులు,మొగుదల నరసింహ,ఎండీ జానీ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి గవర్నమెంట్ హాస్పిటల్ నిర్లక్ష్యం




**-అరకొర సిబ్బందితో ప్రజలకు అవస్థలు**

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** అర్ధరాత్రి పురిటినొప్పులతో తల్లడిల్లుతూ ప్రభుత్వ హసూపత్రి మెట్లెక్కిన ఓ గర్భిణీ మహిళకు తీవ్ర నిరాశ, నిట్టూర్పు ఎదురైంది. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో బండారి సద్గుణ అనే గర్భిణీకి శుక్రవారం అర్ధరాత్రి సమయంలో నొప్పులు ఎక్కువ అవడంతో వెంటనే స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసుకెళ్లగా అక్కడ డోర్లు బంద్ చేసి, ఏ ఒక్క వైద్యులు అందుబా టులో లేరని, ఏ ఒక్క సిబ్బంది పట్టించుకున్న పాపా నపోలేదని వారి కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తంచే శారు. మండల కేంద్రంలో ఉన్న వారికే ఇలాంటి పరి స్థితి ఉంటే మారుమూల గ్రామాల ప్రజలకు ఎంతటి దుర్భర పరిస్థితి ఉందో అని ప్రజలు మండిపడుతు న్నారు. ప్రభుత్వ అంబులెన్స్ సిబ్బంది స్పందించ డంతో వెంటనే జిల్లా హసూపత్రికి వెళ్లడం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్, జిల్లా అధికా రులు తుర్కపల్లి హాస్పిటల్ పై దృష్టి సారించి మండల ప్రజలకు అందుబాటులో 24 గంటల వైద్య సేవలు అందేలా చూడాలని, ప్రజలు కోరుతున్నారు. ఇదివ రకె ప్రభుత్వ హసూపత్రి నిర్లక్ష్యంగా ఉన్న వారిపై చర్యలు తీసుకున్నగాని ఎలాంటి మార్పు కనిపిం చడం లేదు, అరకొర సిబ్బందితో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని మండల వైద్యాధికారులు తెల పడం గమనార్హం.

## ఉద్యోగ రీత్యా బదిలీలు తప్పవు



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** ఉద్యోగ రిత్య బదిలీలు తప్పవని మోట కొండూర్ ఎస్సై అశోక్ అన్నారు. ఆయన శని వారం మోటకొండూర్ పోలీస్ స్టేషన్‌లో ఏఎ స్సైగా పనిచేస్తూ ఎస్సైగా ప్రమోషన్ పోందిన మల్లేష్‌కు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజ్‌గిరి కమిష నరేట్‌లో పోస్టింగ్ లభించిదని, మోటకొండూరు ఎస్సై డి.అశోక్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఘనంగా సన్మా నించి శుభాకంక్షలు తెలిపారు. ఎస్సై అస్పల మల్లేష్ మాట్లాడుతూ ఎస్సైగా ప్రమోషన్ రావడం ఛాల సంతో షంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వెంకటేష్, జలీల్, యాదగిరి, సంతోష్ రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్ పరిశీలన

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ భవ నంలో ఉన్న వాటర్ ఫిల్టర్‌ను పునరుద్ధరించా లనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ సోమల్ల వెంక టేష్ శుక్రవారం ఫిల్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత గ్రా మపంచాయతీ పూర్తి శిథిలావస్థలో ఉందని ఈ భవనానికి మరమ్మత్తులు చేయిం చి, వా టర్ ఫిల్టర్‌ను బాగు చేయించి గ్రామస్తులకు త్వరలోనే స్వచ్ఛమైన ఫిల్టర్ నీరు అందించే లా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.



## తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం తెలంగాణ ఉద్యమాకారులను ఆదుకోవాలని మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు జర్పుల లోక్యనాయక్ కోరారు. శనివారం ఆయ న మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉండాలని అమరవీరుల కుటుంబాలలో ఒక రికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి స్థలం, ఉద్యమ కారులకు ప్రత్యేక గుర్తింపు కార్డులను ఇవ్వాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ కుటుం బాలను ఆదుకుంటామని చెప్పిన విధంగా ప్రతి కుటుంబానికి పెన్షన్ రూ. 30వేలు నెలవారీగా ఇవ్వాలని కోరారు. రైతులను ఆదుకోవాలని, నక్కలగండి ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్ళు అందించాలని, ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చా లని ఆయన కోరారు.

## చెయి చెయి కలిపారు..



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** ఆ గ్రామంలోని యువకులంతా చెయ్యి చెయ్యి కలిపి గ్రామాభివృద్ధికి బాటేశారు. నాడు సుమారు రూ.12ల క్షల వ్యయంతో మినరల్ వాటర్ ప్లాంట్, రూ.1లక్షా యాబై వేల విలువ గల వీధి దీపాల కొరకు ఎల్ఈడి బల్బులు, రూ.80వేల విలువ గల బాడీ ఫ్రీజర్ బాక్స్‌లను దాతల సహకారంతో ఎడవెల్లి సంజీవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పొట్లపహాడ్ గ్రామ పంచాయితీకి ఇచ్చారు. దీంతో గ్రామంలో నూతన మార్పు కనబడింది. శనివారం ఎడవెల్లి యాదిరెడ్డి జ్ఞాపకార్థం వారి సతీ మణి ఎడవెల్లి వెంకటమ్మ, కుమారుడు ఎడవెల్లి క్రాంతి కుమార్ రెడ్డిలు ఎడవెల్లి సంజీవరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ పంచా యితికి సహకారం అందించడం పట్ల గ్రామ ప్రజలు ప్రశంసిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్న లింగయ్య, ఉపస ర్పంచ్ గంగారపు రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో 40 మందికి మంజూరైన కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఆయన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే కార్యకర్తల బాధ్యతని ఆయన తెలిపారు. రాబోవు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థు లను గెలిపించుకునేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగారెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్ పాల్గొన్నారు.

## రేషన్ షాప్ సబ్ సెంటర్ ప్రారంభం



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోట కొండూర్ మండల కేంద్రంలోని మందిర గ్రామం 12వ వార్డు రాయికుంటపల్లి ప్రజల కల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సహకారంతో నెరవేరిందని గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం సబ్ సెంటర్ రేషన్ షాప్‌ను ప్రారంభించినట్లు మోటకొం డూర్ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీని వాస్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు సభ్యులు జూకంటి మదు గెలుపొందిన వెంటనే రాయికుంటపల్లి గ్రామం 12వ వార్డు నుంచి అభివృద్ధి కార్యక్ర మాలు ప్రారంభించినట్లు తెలిపారు.



## హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

**ప్రజాపక్షం/వేములపల్లి:** హెల్మెట్ లేకుండా చేసే ప్రయాణానికి రక్షణ లేదని ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు హెల్మెట్ ప్రాధాన్యత గురించి పోలీస్ కళాబృందం చేత అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జీవితంలో మానవజన్మ ఎంతో గొప్పదని నిర్లక్ష్యంతో ప్రాణాలు పోగొట్టుకోవడం మంచిది కాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జడదాం చిర్ర మల్లయ్య యాదవ్, జడ రాములు యాదవ్ ఉపసర్పంచ్ గుండెబోయిన మల్లయ్య యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ రావు ఎల్లారెడ్డి, గంజి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డిపాజిట్లపై ఉత్తర్వులు జారీ

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మున్సిపల్ ఎన్నికలు 2026లో మున్సిపల్ కౌన్సిలర్‌గా పోటీ చేసే అభ్యర్థులు చెల్లించాల్సిన డిపాజిట్‌లను నిర్ణయించి నిర్దేశిస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులను ఈనెల 8న జారీ చేసింది. ఉత్తర్వులను ఆయా మున్సిపల్ కార్పోరేషన్, మున్సిపాలిటీల కమీషనర్లు, రిటర్నింగ్ అధికారులకు, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన డైరెక్టర్, కమీషనర్లకు, ప్రాంతీయ డైరెక్టర్లకు పంపించారు. మున్సిపాలిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీయేతరులు వార్డు అభ్యర్థిగా పోటీ చేసే వారు రూ.2500, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.1250 చెల్లించాలని పేర్కొంది.

## నేడు సిపిఐ మండల కార్యవర్గ సభ్యుల సమావేశం

**ప్రజాపక్షం/దేవరకొండ;** ఆదివారం మధ్యాహ్నం దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్‌రెడ్డి (సిపిఐ కార్యాలయం)లో నియోజకవర్గంలోని డిండి, దేవరకొండ, చందంపేట, నేరేడుగొమ్ము, కొండమల్లేపల్లి, పెద్దఅడిశర్లపల్లి, గుడిపల్లి మండలాల కార్యవర్గ సభ్యుల సమావేశం ఏర్పాటు చేసినట్లు దేవరకొండ మండల కార్యదర్శి దేపా సుదర్శన్‌రెడ్డి శనివారం తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ పల్లా వెంకట్‌రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి హాజరవుతున్నారని ఆయా మండలాల కార్యవర్గ సభ్యులందరూ సకాలంలో హాజరుకావాలని తెలిపారు.

## రుద్ర సత్తమ్మకు నివాళులు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో సిపిఐ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ రుద్ర రాములు మాతృమూర్తి రుద్ర సత్తమ్మ దశదినకర్మకు మాజీ ఎమ్మెల్యే ఉజ్జని యాదగిరి రావు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, సర్పంచ్ ముత్యాల అంజయ్య, వీరమల్ల యాదయ్య, యాదగిరి పాల్గొన్నారు.



# బిసి రక్షణ చట్టం తీసుకురావాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బీసీలకు ప్రత్యేకంగా బీసీ రక్షణ చట్టం తీసుకురావాలని బీసీ హక్కుల సాదన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్రంలోని రెండున్నర కోట్ల మంది బీసీలకు ప్రభుత్వం బీసీ రక్షణ చట్టం అమలు చేయాలని ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీ రక్షణకు ఇటీవల చట్టం చేయడం జరిగిందని, ఎస్సీలకు, ఎస్టీలకు ఉన్న ఎట్రాసిటి చట్టం మాదిరిగానే బీసీలకు ప్రభుత్వం చట్టం తీసుకొస్తే వారి మీద జరుగుతున్న దాడులు, హింసలు, వివక్షతలకు అడ్డుకట్ట వేయవచ్చన్నారు. రాష్ట్రంలో బీసీలు అత్యధిక సంఖ్యలో ఉన్నప్పటికీ వారిపై అన్యాయాలు, దాడులు జరుగుతున్నాయని ఇందుకు కారణం ఎస్సీ, ఎస్టీలకు ఉన్న మాదిరిగా రక్షణ చట్టం లేకపోవడమేనని, ఏపీలో రక్షణ చట్టం తీసుకొస్తున్న చంద్రబాబునాయుడుకు బీసీ హక్కుల సాధన సమితి అభినందనలు తెలియచేస్తుందని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన ఏ ఒక్క హామిని కూడా నిలబెట్టుకోలేకపోయారని అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం బీసీలను దగా చేసిందే తప్పా బీసీలకు ఒరగబెట్టిందేమి లేదని అన్నారు. ఆయన వెంట సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ జాడి రాజు, దాసరాజు జయరాజు, కొమ్రరాజు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# 'జి రామ్ జి' చట్టాన్ని రద్దుచేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** విబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేత కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం నల్లగొండలోని యాదవ సంఘం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కులను కాలరాస్తూ గ్రామపంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారాలను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ పర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ చట్టం గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యామల శ్రీను, కన్నారావు, ఎండి ముంతాజ్ అలి, గౌతమ్, పగిల శివ,వెంకట్ గౌడ్ ఉన్నారు.

# నో హెల్మెట్ నో పెట్రోల్





**ప్రజాపక్షం/డిండి;** హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ పోయొద్దని దేవరకొండ డిఎస్పి ఎం.వి శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం డిండి పట్టణంలోని హైదరాబాద్‌శ్రీశైలం జాతీయ రహదారిపై జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా నో హెల్మెట్ నో పెట్రోల్ అనే నినాదాన్ని ప్రజల్లో అవగాహన పెంచడానికి పోలీసులు, ప్రజా ప్రతినిధులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఈజే గార్డెన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడడం కోసం, గొడవలకు అవకాశం లేకుండా గ్రామాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిండి ఎస్ఐ బాలకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి శైలేష్, సర్పంచ్‌లు రవి, కృష్ణయ్య పాల్గొన్నారు.

**క్రీడలతో మానసిక ఉల్లాసం...డిఎస్పి శ్రీనివాస్‌రావు**

ప్రజాపక్షం/డిండి; క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు, శరీర ధృడత్వం, సమాజంలో గౌరవం లభిస్తుందని దేవరకొండ డిఎస్పి ఎం.వి. శ్రీనివాస్‌రావు అన్నారు. శనివారం డాక్యతండా పరిధిలోని కీర్తిశేషులు వడ్త్య దీప్లనాయక్ స్మారక జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభించారు.

## ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో వికాసతరంగిణి, చిన్నజీయర్ స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి చెన్నకేశవ దేవస్థానం సారథ్యంలో ఉచిత గర్భాశయ, రొమ్ము క్యాన్సర్ మహిళా ఆరోగ్య శిభిరం శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ శిభిరంలో సుమారు 120 మందికి స్క్రీనింగ్ టెస్టులు చేసి 12 మందిలో డాక్టర్ సోఫాసింగ్ ఆధ్వర్యంలో లక్షణాలు గుర్తించి చక్రపాణి చార్టిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి చైర్మన్ రాజబాబు రెడ్డి, పద్మారెడ్డి తాటికొండ, సిబ్బంది పద్మ, రమారెడిడ అరుణరెడ్డి, మధుమితారెడ్డి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## చైనా మాంజా క్రయవిక్రయాలు చేస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** సంక్రాతి పండుగ సందర్భంగా గాలిపటాలు ఎగురవేసే వారు నిషేదించబడిన చైనామాంజను ఉపయోగించరాదనీ నిషేదించ బడిన చైనామాంజను క్రయ విక్రయాలు చేసిన వారిపై చట్టరీత్యా చర్య చర్యలు తీసుకుంటామని పోచంపల్లి ఎస్‌హెచ్‌ఓ ఎస్సై భాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పండగ వేల మాంజాదారంతో ఏవైనా ప్రమాదాల జరిగితే సదరు అమ్మకాలు సాగించిన వ్యక్తిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంటికి తాళం వేసుకొని, తమ సొంత గ్రామాలకు వెళ్లే వారు, వారి యొక్క ఇంటి అడ్రెస్సను పోలీసులకు తెలపాలని కోరారు.



## అంతర్జాతీయ స్థాయిలో కబడ్డీకి ఆదరణ

**ప్రజాపక్షం/దేవరకొండ;** అంతర్జాతీయ స్థాయిలో కబడ్డీకి అత్యంత ఆదరణ ఉందని దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నేనావత్ అభిలాష్‌నాయక్ సౌజన్యంతో నిర్వహిస్తున్న దేవరకొండ డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలను ప్రజా ప్రతినిధులు, కబడ్డీ నిర్వాహకులతో కలిసి కబడ్డీ పోటీలను ప్రారంభించారు.

**పేదలకు సిఎంఆర్ఎఫ్‌తో కార్పొరేట్ వైద్యం**



పేదలకు సిఎంఆర్ఎఫ్‌తో కార్పొరేట్ వైద్యం లభిస్తుందని దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్ అన్నారు. శనివారం నియోజకవర్గంలో సిఎం సహాయనిధి ద్వారా మంజురైన చెక్కులను బాదితులకు ఎంఎల్ఏ బాలునాయక్ అందజేశారు. ఈకార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్‌లు, కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిట ఆశాదీపం ఉషయ్య



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** నిత్యం ప్రజా సేవకే అంకితమై, నేనున్నానంటూ పేదల పాలిట అభయ హస్తంగా సేవలు అందిస్తున్న ప్రజా సేవకుడు, ఇంకా మనుగడలో మరింత సేవలు అందించి ప్రజల ఆశీర్వాదంతో జీవించాలని పుట్టినరోజు సందర్భంగా బత్తుల ఉషయ్యకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం శభరి గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఉషయ్య జన్మదిన వేడుకలకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి కేక్ ను తినిపించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టీ పి సి సి కార్యదర్శి దైద రవీందర్, జిల్లా నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి,తాజా సర్పంచ్‌లు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

## మధుసూదన్ రావు మృతికి సంతాపం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :**పట్టణనికి చెందిన ప్రముఖ సామాజికవేత్త, నంది అవార్డు గ్రహీత పసుపులేటి మధుసూదనరావు మృతి నల్లగొండ కళా జగత్తుకు తీరని లోటని పలువురు సాహితీవేత్తలు అభిప్రాయపడ్డారు. శనివారం నల్లగొండలో గుండెపోటుతో మృతి చెందిన మధుసూదన్ రావు టి కృష్ణ దర్శకత్వంలో వెలువడిన అందరికంటే మొనగాడు సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా వ్యవహరించారు. ఆయన తన స్వీయ దర్శకత్వంలో ఈ చరిత్ర చెరిపేద్దాం అనే డాక్యుమెంటరీ సినిమా తీశారు. మధుసూదన్ రావుకు నివాళులర్పించిన వారిలో ప్రముఖ సాహితీ వేత్త వేణు సంకోజు, డాక్టర్ కొల్లోజు కనకాచారి,అలుగుబెల్లి రామచంద్రారెడ్డి,మాదగాని శంకరయ్య,కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ఉన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** జిల్లా పశుగణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మండలంలోని లింగాల గ్రామంలో ఉచిత పశువైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరాన్ని ఆ గ్రామ సర్పంచ్ గార్లపాటి స్వర్ణశ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ అనంతుల వెంకన్న, పొనుగోడు పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ లింగయ్య, మహబూబ్ అలీ, సైదులు పాల్గొన్నారు. 35 పశువులకి గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రానికి చెందిన మాజీ కారోబార్ గురుక మల్లయ్య ఇటీవల మరణించడంతో శనివారం సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మల్లయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందజేసి ఎల్లప్పుడు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ బస్టాండ్‌లో కిలాడి లేడీ అరెస్ట్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పట్టణ బస్టాండ్ పరిసరాల్లో గత కొన్ని రోజులుగా ప్రయాణికులను లక్ష్యంగా చేసుకుని జేబు దొంగతనాలు,బ్యాగ్ కటింగ్‌లకు పాల్పడుతున్న కిలాడి లేడీని శనివారం టూ టౌన్ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు.మగవేషం ధరించి అమాయక ప్రయాణికులను మోసం చేస్తూ దొంగతనాలకు పాల్పడుతున్న ఆడ దొంగపై పలువురు బాధితులు టూ టౌన్ ఎస్ఐ వై సైదులు కి ఫిర్యాదులు చేయడంతో ఆయన వెంటనే స్పందించి క్రైమ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఎస్ఐ ఆదేశాల మేరకు క్రైమ్ సిబ్బంది రంగంలోకి దిగగా, కానిస్టేబుల్ శంకర్,లావూరి బాలకోటిలు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి విస్తృత విచారణ చేపట్టారు. వారి చాకచక్యమైన దర్యాప్తు ఫలితంగా ఘరానా కిలాడి లేడీగా పేరుగాంచిన పసుపులేటి రేణుకతో పాటు ఆమె సహచరుడు అరవింద్ ను అదుపులోకి తీసుకున్నారు.

## గృహజ్యోతి పథకానికి దరఖాస్తు

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం గృహ జ్యోతి పథకానికి అర్హులైన ఉండి దరఖాస్తు చేసుకోని వారికి రాష్ట్ర ప్రభుత్వం మరల దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చిందని గృహజ్యోతి పథకానికి అర్హులైన వారు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, కరెంట్ బిల్లు, ప్రజా పాలన కార్డుల జిరాక్సలను తీసుకొని వచ్చి స్థానిక ఎంపిడివో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## చైనా మాంజాపై బహిష్కరిద్దాం



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** దత్తాయపల్లి గ్రామంలో జిల్లా కలెక్టరేట్ ఆదేశానుసారం గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ ఆధ్వర్యంలో కళాబృందంచే డ్రగ్స్, గంజాయి పైన, పతంగులకు వాడే మాంజా పైన కళాబృందంచే పాటల రూపంలో, నాటికల రూపంలో గ్రామంలో అవగాహన కల్పించారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న చైనా మాంజను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి జహంగీర్, కళాబృందం సభ్యులు, దత్తాయపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు యువతీ యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలం అంబేద్కర్ చౌరస్తా నందు శనివారం స్థానిక ఉపసర్పంచ్ పానుగంటి వెంకటయ్య,న్యాయవాదులు కోరే కిషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు.



# యువ కవాతు జయప్రదం చేద్దాం






**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ :** ఈనెల 18న ఖమ్మం పట్టణంలో నిర్వహిస్తున్న సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభలో యువ కమ్యూనిస్టులు నిర్వహించే కవాతును జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు కోరారు.శనివారం సిపిఐ కార్యాలయం మగ్దుంభవన్‌లో ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.దేశంలో పెరిగిపోతున్న అవినీతి,నిరుద్యోగంపై ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారమే ఎజెండాగా నిరంతరం పోరాడుతున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. ఈ సమావేశానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు అధ్యక్షత వహించగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బూడిద సురేష్,నాయకులు గడ్డం నవీన్,శోభన్ నాయక్,కట్ట దశరథ, కట్కూరి లింగస్వామి,గోపగోని ఉదయ్,శివ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నూతనకల్ :** సిపిఐ శత వసంతాల ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరించారు. వెంకట్‌రెడ్డి, నరేష్, వెంకట్, గిరి, పద్మ, చైతన్య, మల్సూర్ పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** జనవరి 18న ఖమ్మం నగరంలో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల ముగింపు బహిరంగ సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు తరలిరావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి జరిగిన సింగరాజుపల్లి గ్రామ సమావేశానికి హాజరైన బుచ్చిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా సిపిఐ జెండా అని దున్నేవాడికి భూమి నినాదంతో లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని అన్నారు. ఈసమావేశంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఎలిమినేటి హుస్సేన్, శాఖ కార్యదర్శి వెంకటయ్య, సభ్యులు రామచంద్రం, తిరుపతయ్య, కస్నా, సిర్య, ఈదమ్మ,పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి పండుగలోపు చేనేత రుణమాఫీ ఖాతాల్లో జమ

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర చేనేత కార్మికులకు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ డబ్బులను సంక్రాంతి పండుగ లోపు ఖాతాలో జమ చేస్తారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ కార్మికుల మెరుగైన జీవనోపాధికై చిత్తశుద్ధితో పనిచేస్తూ చేనేత కార్మికుల పక్షాన నిలబడి తీరుతుందని ఆయన అన్నారు. ఇప్పటికే ప్రవేశపెట్టిన పథకాల అమలుతో పాటు రానున్న రోజుల్లో ఇక్కత్ చేనేత వస్త్రాలను టెస్కో ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసేటట్లుగా ముఖ్యమంత్రి యోచిస్తున్నట్లు తెలిపారు. చేనేత కార్మికులు అనుబంధ సంఘాలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదనీ ఎన్నికల వేళ కొందరు పార్టీ నాయకులు రాజకీయ లబ్ధి కోసం చేస్తున్నవన్నీ నిషితంగా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. పోచంపల్లి మున్సిపాలిటీ వార్డులకు బలమైన అభ్యర్థులను బరిలో నిలుపుతున్నట్లు అన్ని సీట్లు సాధించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరు ఎన్ని ఎత్తుగడలు వేసినా మున్సిపాలిటీ ప్రజల మద్దతు తమకే ఉందని అన్ని వార్డులు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుని చైర్మన్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు.

## తవక్లాపూర్ ప్రజల అవస-రాలకనుగుణంగా పాలన

**ప్రజాపక్షం/డిండి;** గాంధీజి కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా తవక్లాపూర్ గ్రామ ప్రజల అవసరాలకనుగుణంగా గ్రామ పాలన సాగుతుందని ఆ దిశగా పనిచేయనున్నట్లు తవక్లాపూర్ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య తెలిపారు. శనివారం తవక్లాపూర్ నుండి నగారదుబ్బ తండా(డిండి) వెళ్లే ప్రధాన రహదారి వానాకాలంలో కురిసిన వర్షాలకు పాడై పోవడంతో ప్రజలు ఎన్నిసార్లు అధికారులను మొరపెట్టుకున్నా మరమ్మతులు చేయకపోవడంతో ఇటీవలే సర్పంచ్‌గా ఎన్నికైన కృష్ణయ్య కోతకు గురైన రోడ్డుపై మట్టి పోయించి వాహనాల రాకపోకలను సుగమం చేశారు. రోడ్డు పక్కన పేరుకుపోయిన కంప చెట్లను తొలగించారు.





## నర్సింహా మృతి బాధాకరం

**ప్రజాపక్షం/చింతపల్లి :** రాశిక నర్సింహా మృతి బాధాకరమని వెంకటంపేట గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తీదేడు గ్రామంలో మృతుడు నర్సింహా భౌతికకాయానికి శనివారం సర్పంచ్ స్వప్న పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట గ్రామ ఉప సర్పంచ్ వెంకటయ్య యాదవ్, ధరణిపతి రమణారావు తదితరులున్నారు.

మండల పరిధిలోని తీదేడు గ్రామానికి చెందిన రాశిక నర్సింహా మృతి బాధాకరమని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. శనివారం తీదేడు గ్రామానికి చేరుకొని నరసింహా భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## అవినీతి అంతమే బిఎస్‌పి పంతం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మున్సిపాలిటీలో గత పాలకులు చేసిన అవినీతి అక్రమాలను ఎండగట్టడమే బీఎస్పీ లక్ష్యమని ఆ పార్టీ జోనల్ ఇన్‌చార్జి కత్తుల కాన్షిరాం, జిల్లా అధ్యక్షుడు రావుల పాటి రవిశంకర్‌లు అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన వారు పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఇప్పటివరకు పాలించిన పార్టీల వైఫల్యం వల్ల అవినీతి, కుటుంబపాలన, కాంట్రాక్ట్ రాజకీయాలు రాజ్యమేలాయన్నారు. తాము పదవుల కోసం పోటీ చేయడం లేదని ప్రజాప్రయోజనాలే కర్తవ్యమన్నారు. బహుజనులు రాజకీయ శక్తిగా ఎదగాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ఈసీ మెంబర్ గాలిబ్, నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు, నియోజకవర్గ నాయకులు నరసింహా తదితరులు పాల్గొన్నారు.

## చాడ యువతకి క్రికెట్ బ్యాట్‌లు



**ప్రజాపక్షం/మోటకొండూరు :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలం చాడలో శనివారం చాడ దొంతి నర్సింహులు వారి తండ్రి దొంతి ముత్యాలు జ్ఞాపకార్థం యూత్‌కు రెండు క్రికెట్ బ్యాట్లు అందజేశారు. వారు మాట్లాడుతూ క్రీడలు యువతకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ముదిరాజ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండలంలోని చాడ, ముత్తిరెడ్డిగూడెం, మోటకొండూర్, ఆరెగూడెం, ఇక్కుర్తి, మాటూరు తదితర గ్రామాలలో మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను నేడు ఆలేరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ జరుగుతున్నదని లబ్దిదారులు సకాలంలో హాజరై చెక్కులు తీసుకోవాలని మోటకొండూరు తహసిల్దార్ నాగదివ్య తెలిపారు.

## నిరాహార దీక్షలో ఉద్యమకారుల ఫోరం



**ప్రజాపక్షం/వలిగొండ :** నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట శనివారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సీమ శ్రీనివాస్ పిలుపుమేరకు ఉద్యమకారుల ఫోరం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షకు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ ప్రారంభించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, పులికొండ మండల ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారవుని శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## చెక్కులు అందజేత



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి లబ్ధిదారులు మోత వెంకటేశం సీఎం రిలీఫ్ ఫండ్ రూ.49,000, వెల్వర్తిగ్రామానికి చెందిన గంగిరెద్దుల పంతులుకు రూ.60,000, బొజ్జ దానయ్య రూ.40,000, గుండు రవికి రూ.36,000 చెక్కుల పంపి ణీలో పాల్గొన్న పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య పాల్గొన్నారు.



## పట్టణాల నుంచి పల్లెలకు..

**కొర్లపహాడు టోల్‌గేట్ కిక్కిరిసింది**

సంక్రాంతి పండుగ నేపథ్యంలో పట్టణాల నుంచి స్వగ్రామాలకు వెళ్లే వారి సంఖ్య భారీగా పెరిగింది. దీనికి తోడు విద్య సంస్థలకు ప్రభుత్వం సెలవులు ప్రకటించడంతో ఉద్యోగస్తులకు శనివారం, ఆదివారం సెలవులు రావడంతో జాతీయ రహదారిపై వాహనాల రద్దీ ఒక్కసారిగా పెరిగింది.విజయవా-హైదరాబాద్ జాతీయ రహదారిపైని కొర్లపహాడు టోల్‌గేట్ వద్ద శనివారం కార్లు, బస్సులు,లారీలు వరుసలుగా నిలిచాయి.టోల్‌గేట్ వద్ద వాహనాలు నెమ్మదిగా కదలడంతో కొంతసేపు ట్రాఫిక్ జామ్ పరిస్థితి నెలకొంది.పండుగ వాతావరణంతో ముందస్తుగా గ్రామాల బాట పట్టిన ప్రయాణికుల కారణంగా రద్దీ ఎక్కువగా కనిపించింది. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరిస్తున్నారు.

– ప్రజాపక్షం/నకిరేకల్

# పని హక్కుపై బిజెపి దాడిని ఖండిద్దాం

### డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి రాజేశ్వరరావు




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రధాని మోదీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 2005ను రద్దు చేసి జిరాంజి 2025 పేరుతో 197 బిల్లును తీసుకురావడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఈ ప్రతిపాదనను విరమించుకోవాలని, పని హక్కుపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడిని ప్రతి వ్యక్తి ఖండించాలని డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వర రావు అన్నారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ స్వతంత్ర పోరాటంలో అహింసా మార్గంలో పోరాటం చేసి సత్యాగ్రహమే ఆయుధంగా బ్రిటిష్ పాలనపై పోరాటం చేసిన జాతి పిత మహాత్మా గాంధీ పేరును ఉపాధి హామీ పథకం నుండి తొలగించి కొత్త పేరు పెట్టడమే కాకుండా పథకం యొక్క ముఖ్య ఉద్దేశ్యం దెబ్బతీసే విధంగా చేస్తూ బిజెపి ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని వారు అన్నారు. యూపిఏ ప్రభుత్వంలో సోనియా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టారని, గ్రామీణ ప్రాంతాల ప్రజలు పట్టణాలకు వలసలు పోకుండా వారు నివసించే గ్రామంలోనే పని కల్పించే విధంగా పార్లమెంట్‌లో చట్టం చేసి ప్రతి రాష్ట్ర ప్రభుత్వం కూడా అమలు చేసే విధంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చి వచ్చిందని గుర్తు చేశారు. కాని బిజెపి ప్రభుత్వం కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు భరించాలనే మార్పులు చేయడం వల్ల ఈ పథకాన్ని రాష్ట్రాలకు భారంగా మార్చి రద్దు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పోరేట్ సంస్థలకు మేలు చేసే విధంగా గ్రామీణ కూలీలు పట్టణాలకు వలసపోయే విధంగా కేంద్రం పథకంలో మార్పులు చేసిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి ఆదేశాల మేరకు జనవరి 20 నుంచి మోడీ ప్రభుత్వం యొక్క కుట్రలకు వ్యతిరేకంగా సూర్యాపేట జిల్లాలో పెద్దఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామీణ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొని పథకాన్ని తిరిగి తీసుకొని వచ్చే వరకు ఈ పోరాటాన్ని కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్‌అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చింతమల్ల రమేష్, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, నాగుల వాసు, అక్కినపల్లి జానయ్య, ఆలేటి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# కేసుల దర్యాప్తులో జాప్యం లేకుండా ఉండొద్దు

### పాలకవీడు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్‌పి నర్సింహ్మా



**ప్రజాపక్షం/పాలకవీడు:** కేసుల దర్యాప్తులో జాప్యం లేకుండా, పారదర్శకంగా పనులు పూర్తి చేయాలని జిల్లా ఎస్‌పి కె.నర్సింహా అన్నారు. శనివారం పాలకవీడు పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. శాంతిభద్రతల పరిరక్షణ, పోలీస్‌స్టేషన్ల పనితీరును పర్యవేక్షించే క్రమంలో భాగంగా స్టేషన్‌లోని రికార్డులను, ఆయుద సామాగ్రి, పరిసరాలను నిశితంగా పరిశీలించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రిజిస్టర్లు, క్రైమ్ రికార్డులు, పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఆయుధాలు, కమ్యూనికేషన్ సెట్లు, ఇతర రక్షన పరికరాలను అత్యవసర సమయాల్లో వీటిని సమర్ధవంతంగా వినియోగించేలా ఎలప్పుడు సిద్దంగా ఉంచుకోవాలని సూచించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను ఓపికగా విని తక్షణమే స్పందించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా మహిళలు, వృద్దులు, చిన్నారుల భద్రత విషయంలో రాజీ పడకూడదని అన్నారు. మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు, ఇసుక అక్రమ రవాణ, బెల్టుషాపులపై కఠినంగా వ్యవహరించాలని, రాత్రి పూట గస్తీని ముమ్మరం చేయాలని అన్నారు. పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగేలా పారదర్శకంగా విధులు నిర్వహించాలని, సాంకేతికతను వాడుకుంటూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో స్థానిక డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి, సిఐ చరమందరాజు, ఎస్‌బి సిఐ రామారావు, డిసిఆర్‌బి సిఐ రాంబాబు, ఎస్ఐ కోటేష్, ఆర్ఎస్ఐ అశోక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి నిత్యకల్యాణ మహోత్సవం

**ప్రజాపక్షం/యాదాద్రి :** విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. అనంతరం ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు మానేపల్లి రామారావు, మురళీకృష్ణ, గోపీకృష్ణ పూజలు నిర్వహించారు.

## సర్పంచ్‌లను సన్మానించిన పంచాయతీ యూనియన్

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలం గ్రామపంచాయతీ యూనియన్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల గ్రామ సర్పంచ్‌లను సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తాము గత కొన్ని రోజులుగా ఎదుర్కొంటున్న సమస్యలు దృష్టిలో పెట్టుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు కసరబోయిన శ్రీశైలం యాదవ్, గౌరవ అధ్యక్షులు పల్లెపాటి లక్ష్మీనరసింహ, ఉపాధ్యక్షులు భూషి శేఖర్, ప్రధాన కార్యదర్శి పలుగుల ప్రశాంతి, కోశాధికారి తూటి కృష్ణ, కార్మికులు పాల్గొన్నారు.

## సిపిఐ క్యాడర్ సమాయత్తం కావాలి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఈనెల 18న ఖమ్మం పట్టణంలో సిపిఐ బారీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు సిపిఐ క్యాడర్, సానుభూతిపరులు సమాయత్తం కావాలని జాతీయ మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి అన్నారు. శనివారం బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మల్లేశ్వరి మాట్లాడుతూ కార్పోరేట్ మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఐ లౌకిక శక్తులను ఏకం చేసేందుకు ఈ బహిరంగ సభ తోడ్పడుతుందన్నారు. రైతులు, కార్మికులు పేదల సమస్యల పరిష్కారానికి సిపిఐ నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నీరుగార్చేలా కేంద్ర ప్రభుత్వం మార్పులు చేయడానికి తప్పు పట్టారు. ఈ కార్యక్రమంలో నాయకురాళ్లు సుందరి పద్మ, బండి ప్రమీల, లలిత, జ్యోతి, హసీనా, రవళి, ఆస్మా, శైలజ, బేబి, లక్ష్మి పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ధర్నా ఉద్రిక్తం

**ప్రజాపక్షం/జనగామ:** ఇటీవల కేటీఆర్ జనగామలో చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారాన్ని రేపుతున్నాయి. యూత్ కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ కటౌట్‌ను ఉరితీయగా, బిఆర్‌ఎస్‌వి నాయకులు రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి కటౌట్లను ఉరితీశారు. శనివారం యూత్ కాంగ్రెస్ నాయకులు మళ్లీ కేటీఆర్ చిత్ర పటానికి చెప్పుల దండలు వేసి ఆర్‌టిసి చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ క్రమంలో పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నంలో కేటీఆర్ చిత్ర పటం తలకు తగిలి ఓ యూత్ కాంగ్రెస్ కార్యకర్తలకు గాయమైంది. దీనితో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆర్‌టిసి చౌరస్తాలో నిరసనకు దిగారు. దీనితో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. యూత్ కాంగ్రెస్ ధర్నా ఉద్రిక్తంగా మారింది. సుమారు గంటలకు పైగా నిరసన తెలపడంతో వాహనాలు నిలిచిపోయి ట్రాప్ జామ్ అయింది. చివరకు కొందరు యూత్ కాంగ్రెస్ నాయకులను బలవంతగా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కొందరికి నచ్చజెప్పడంతో ముగిసింది. కేటీఆర్ వాఖ్యల నేపథ్యంలో జనగామలో ఒకరికి మించి మరోకరు కార్యక్రమాలు చేస్తుండడంతో ఎప్పుడు ఏం జరుగుతుందన్నది పోలీసులకు సవాల్‌గా మారింది. బిఆర్‌ఎస్ నాయకులు రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.

## నిరసన కార్యక్రమంలో ఉద్రిక్తత

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జిల్లా కేంద్రంలో శనివారం కాంగ్రెస్ అనుబంధ సంఘం ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిత్రపటానికి చెప్పులు వేసి నిరసన తెలుపుతున్న సమయంలో పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది.ఈ క్రమంలో ఓ ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్త తలకు తీవ్ర గాయమై రక్తస్రావమంది. పోలీసుల తీరును నిరసిస్తూ కార్యకర్తలు చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నేతలకు, పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఘటనతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగగా, పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు రంగంలోకి దిగారు.

## భూ భారతి మోసాలపై కేసు నమోదు

**ప్రజాపక్షం/జనగామ:** మీ సేవా సెంటర్లలో భూ భారతి స్లాట్ బుకింగ్ సందర్భంగా జరిగిన మోసాలపై జనగామ పోలీసులు కేసు నమోదు చేశారు. జనగామ తహశీల్దార్ ఇంద్రవల్లి హుస్సేన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు సిఐ సత్యనారాయణరెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత నెల 24న భూ రిజిస్ట్రేషన్‌లో ప్రభుత్వం నిర్దేశించిన మార్కెట్ విలువ ఆధారంగా చెల్లించవలసిన స్టాంట్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చలానా మొత్తాన్ని పూర్తిగా చెల్లించకుండా అత్యల్ప మొత్తం మాత్రమే చెల్లించినట్లు తమకు ఆధారాలు లభ్యమైనట్లు తహశీల్దార్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కింది సంఖ్యలు తీసివేసి పై మొత్తాన్ని చెల్లించడం జరిగిందన్నారు. డాక్యుమెంట్ నెంబర్ 1834/2025కి చలానా లక్షా 26వేల 133 రూపాయలు చెల్లించాల్సి ఉండగా కేవలం 1261 మాత్రమే చెల్లించి లక్షా 24వేల 872 రూపాయల మోసానికి పాల్పడ్డారని, అలా 10 డాక్యుమెంట్లలో 8లక్షల 68వేల 884 రూపాయలకు గాను లక్షా 33వేల 7 రూపాయలు చెల్లించి 8లక్షల 55వేల 577 రూపాయలు చెల్లించకుండా మోసాలకు పాల్పడినట్లు తహశీల్దార్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. విచారణలో దోషులను పట్టుకుంటామని ఎంతటి వారైనా వదలిపెట్టకుండా అరెస్ట్ చేస్తామని సిఐ సత్యనారాయణరెడ్డి తెలిపారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం కూడా సుమోటాగా కేసు నమోదుచేసి విచారణ జరపాలని, రాష్ట్రంలో అన్ని చోట్ల ఇలాంటి విచారణ చేయాలని చీఫ్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు.

# కెటిఆర్ అహం తగ్గించి మాట్లాడు



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** తెలంగాణ ప్రజలు బి ఆర్ ఎస్ పార్టీని ప్రజలు ఓడించిన కేటీఆర్ అహం తగ్గలేదని పరకాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ అన్నాడు. ఆత్మకూర్ మండల కేంద్రంలో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జాతీయ రహదారిపై పెద్ద ఎత్తున కేటీఆర్ డామ్ డామ్ అంటూ నిరసనలు తెలుపుతూ యూత్ మండల అధ్యక్షులు తనుగుల సందీప్ అధ్యక్షతన కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అనంతరం ముఖ్య అతిథిగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ కేటీఆర్ రాజకీయాల్లో నిలదొక్కుకోవడానికి వ్యక్తిగత దూషణలకు దిగడం దురదృష్టకరమని ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేకనే ఇటువంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో 80 శాతం సీట్లలో కాంగ్రెస్ పార్టీ గెలవటంతో కేటీర్ కు మతిభ్రమించిందని దుయ్యబట్టారు.రానున్న మున్సిపాలిటీ,ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ అఖండ మెజార్టీ సీట్లలో గెలుస్తుందని అన్నారు.వెంటనే కేటీర్ చేసిన అహంపూరిత మాటలను వెనక్కి తీసుకుని లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి లకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారపు రాజేష్,నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్లు ఎండి ఉస్మాన్ పాష,అచ్చ వర్ష, మచ్చ రాజేష్, మండలాల అధ్యక్షులు నల్ల సుధాకర్,అప్పం కుమారస్వామి, ఉపాధ్యక్షులు కొక్కరకొండ కిరణ్,సిలువేరు రాఘవ,మడిపల్లి రాజు, మురళీ కరీం,షరీఫ్, అమీర్ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వీరభద్రుడి కళ్యాణంతో జాతర బ్రహ్మోత్సవాలు





**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:**ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన హనుమకొండ జిల్లా భీమదేవర పల్లి మండలం కొత్తకొండలో కొలువైన భద్రకాళీ సమేత వీరభద్రుడి కళ్యాణం తో బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనట్లు ఈవో కిషన్ రావు తెలిపారు.కళ్యాణ మహోత్సవంతో జాతర బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి.ఈ నెల 11న త్రిశూలార్చన,12న బలిహారణ,13న లక్ష బిల్వార్చన,14న భోగిపండుగ సంబరాలు,15న మకర సంక్రాంతి పురస్కరించుకోని బండ్లు తిరుగుట,16న పుష్పయాగం,17న త్రిశూల స్నానం,18న అగ్ని గుండాలు,స్వామి వారి గ్రామ పర్యటనతో బ్రహ్మోత్సవాల ముగింపు ఉంటుంది.ఏటా జరిగే ఈ జాతరకు మూడు లక్షలకుపైగా భక్తులు రానున్నారు. **స్థల చరిత్ర:** కాకతీయ సామ్రాజ్య కాలంలో ఆధ్యాత్మిక కాంతిని విరజిమ్మిన అపురూపమైన శైవక్షేత్రం శ్రీ కొత్తకొండ వీర భద్ర స్వామి దేవాలయం. ఈ క్షేత్రం కేవలం ఒక దేవాలయం మాత్రమే కాదు ఇది శివతత్త్వానికి, వీరత్వానికి, తపోబలానికి సాక్ష్యంగా నిలిచిన పవిత్ర స్థలం పురాణ గాథల ప్రకారం, దక్షయాగం అనంతరం పరమశివుని ఆజ్ఞతో అవతరించిన వీరభద్రుడు తన ఉగ్ర రూపాన్ని శాంతింపజేసుకోవడానికి ఈ కొండపైన ఘోర తపస్సు చేసి ఆత్మలింగ రూపంలో వెలసినట్లు భక్తుల విశ్వాసం. ఇవి కాకతీయుల కాలంలోని జల నిర్వహణ ప్రతిభను, శివభక్తిని ప్రతిబింబిస్తాయి. **మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా బ్రహ్మోత్సవాలు:** ఈ పుణ్యక్షేత్రంలో ప్రతి సంవత్సరం మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. సూర్యనారాయణుని గమనాన్ని ఆధారంగా చేసుకొని జరిగే ఈ మహోత్సవం, కాలచక్రానికే ప్రతీకగా నిలుస్తుంది. ఈ సమయంలో వీరభద్ర స్వామిని దర్శించి మొక్కులు చెల్లిస్తే, శత్రు బాధలు, శరీర సంబంధమైన వ్యాధులు, గ్రహపీడలు, సమస్త ఈతి బాధలు తొలగిపోతాయని భక్తుల అచంచల విశ్వాసం. కొత్తకొండ వీరభద్ర స్వామి క్షేత్రం భక్తికి, చరిత్రకు, ఆధ్యాత్మిక శక్తికి చిరస్థాయిగా నిలిచిన మహా క్షేత్రంగా నేటికీ వెలుగొందుతోంది.

# ఘనంగా గోల్డెన్ ఓక్ స్కూల్స్ వార్షికోత్సవం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** వరంగల్, హనమకొండలోని గోల్డెన్ ఓక్ స్కూల్స్ హనుమకొండలోని కాళోజీ కళాకేత్ర ఆడిటోరియంలో చైర్మన్ గంటా రవికుమార్ మార్గదర్శకత్వంలో వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది.మహిళల బలం, స్థితిస్థాపకత, విజయలను గౌరవించే నారీ శక్తి: మహిళా సాధికారతను జరుపుకోవడం అనే వార్షికోత్సవ థీమ్‌తో సమాజం, సంస్కృతి, దేశ నిర్మాణంలో మహిళల సహకారాన్ని ప్రదర్శించే ప్రదర్శనలు జరిగాయి. విద్యార్థులు మహిళా సాధికారత, లింగ సమానత్వాన్ని జరుపుకుంటూ నృత్యాలు, స్కిట్‌లు, ప్రసంగాలు ప్రదర్శించారు. ఈ థీమ్ విశ్వాసం, నాయకత్వం, సమాజంలో మహిళల పాత్రల గౌరవాన్ని నింపడంపై, రెట్రో రివైవల్: ఎ బ్లాస్ట్ ఫ్రోమ్ ది పాస్ట్" అనే థీమ్ విద్యార్థులను, అతిథులను గత దశాబ్దాల గుండా ఆహ్లాదకరమైన ప్రయాణానికి తీసుకెళ్లింది, గ్రూవీ పర్ఫార్మెన్స్‌లు, ఫంకీ డ్యాన్స్‌లు, క్లాసిక్ మ్యూజిక్‌లను ప్రదర్శించింది. ఈ వేడుకలు విద్యార్థుల విద్యా, కళలు, క్రీడా సహపాఠ్యాలలో ప్రతిభను ప్రదర్శించాయి.

# సిపిఎస్ రద్దు, పిఆర్‌సి సాధనకు త్వరలో కార్యాచరణ




**ప్రజాపక్షం/హనుమకొండ :** సీపీఎస్ రద్దు, పీఆర్సీ సాధన అజెండా గా త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని ఎస్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ తెలిపారు. శనివారం హనుమకొండ ఎస్టీయూ భవన్ లో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కామగోని రాంబాబు అధ్యక్షతన జిల్లా ప్రథమ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన విధంగా సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 51 శాతం ఫిట్ మెంట్ తో నూతన పీఆర్సీ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ రెండు అంశాలే ఎజెండాగా త్వరలో కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.ప్రభుత్వం నెల నెలా విడుదల చేస్తున్న 700 కోట్లు బకాయిలు ఏ మాత్రం సరిపోవటం లేదని, నెలకు1000 కోట్లు కేటాయించి ఉపాధ్యాయులకు రావాల్సిన బకాయిలు అన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేమునూరి రాంబాబు, సాంబయ్య, సూర రమేష్, సదయ్య, ఆర్ సుధాకర్ రెడ్డి, మాలోత్ గణపతి, మధు లిమాయే, దానం నాగరాజు, శివకోటి, జిల్లా బాధ్యులు, మండల బాధ్యులు పాల్గొన్నారు.

# శబరిమలకు భక్తులను సిద్ధం

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని పలు గ్రామాల అయ్యప్ప మాలధారణ పొందిన స్వాములు శనివారం అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో గురు స్వామి జానకి రామారావు స్వాములకు ఇరుముడి కట్టి శబరిమలకు భక్తులను సిద్ధం చేశారు. దీంతో ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాములు శరణు ఘోషతో ప్రాంగణం దద్దరిల్లింది. స్వామి శరణం..అయ్యప్ప శరణం.... భగవాన్ శరణం.... భగవతి శరణం .... స్వామియే అయ్యప్పో.... అయ్యప్పో స్వామియే.... అంటూ అయ్యప్ప పాటలు పాడుతూ శబరిమలై కి తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, గత స్వాములు, కన్య స్వాములు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ముల్కనూర్ మోడల్ స్కూల్ విద్యార్థిని

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఈఎల్‌టిఏ) హనుమకొండ శాఖ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇంగ్లీష్ ఒలంపియాడ్ టెస్ట్ మరియు స్టూడెంట్ టెడ్ ఎడ్ టాక్స్ ను వరంగల్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్.ఐ.టి) లో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో జూనియర్ విభాగంలో జరిగిన స్టూడెంట్ టెడ్ టాక్స్ పోటీలలో ముల్కనూర్ మోడల్ స్కూల్ కి చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థిని సి.హెచ్. సంకీర్తన జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ఈనెల 24న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎండి ముజీబుర్ రెహమాన్, కే. శ్రీనివాస్, శ్రీవాణి, హైమావతి మరియు ఇతర ఉపాధ్యాయ బృందం విద్యార్థినిని అభినందించారు.

## సర్క్యూట్ హౌస్ రోడ్డులో డ్రైనేజ్ సమస్యకు పరిష్కారం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ సర్క్యూట్ హౌస్ రోడ్డులో కల చర్చి ఎదురుగా ఉన్న ఒక రెస్టారెంట్ నుండి వచ్చే డ్రైనేజ్ కాలువ నిండి రోడ్డుపై దుర్వాసనతో మురుగు నీరు ప్రవహిస్తూ వాహనదారులు, ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగించింది. ఈ సమస్యను పలుమార్లు సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ వార్తాపత్రికలు మరియు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన విజ్ఞప్తికి స్పందించిన కాంగ్రెస్ నాయకులు నాయిని లక్ష్మి రెడ్డి తదితరుల శ్రద్ధతో ఈరోజు సమస్యకు పరిష్కారం చూపుతూ ప్రొక్లైనర్ ద్వారా కాలువ శుభ్రపరిచే పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్రం శ్రీను జవాన్ దామోదర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధికి తోడ్పడడం అభినందనీయం

**ప్రజాపక్షం/జనగామ:** సామాజిక బాధ్యతతో కార్పోరేట్ సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పడడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ సంస్థ రౌండ్ టేబుల్ ఇండియా వారి సహకారంతో అసంపూర్తి భవనాన్ని పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు మెరుగైన వసతులను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఈబీ సహాయ కార్యదర్శి రామరాజు, సంస్థ ప్రతినిధులు నాగలక్ష్మి, సునీల్ కుమార్, పాల్గొన్నారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలో గ్రీన్‌వుడ్ విద్యార్థుల ప్రభంజనం

**ప్రజాపక్షం/మహదేవపూర్:** మండలకేంద్రంలోని గ్రీన్‌వుడ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి పొందారు. ఈ సందర్భంగా శనివారం ఉపాధ్యాయుడు మొగిలి, విద్యార్థులను పాఠశాల యాజమాన్యం సత్కరించారు.అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 7,8,9 తేదీలలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సైన్స్‌ఫెయిర్‌లో సంతోషపు నైసీ, వెన్నపురెడ్డి మధుప్రియ రిక్రియేషనల్ మ్యాథమెటికల్ థింకింగ్ అంశంపై ఉత్తమ ప్రతిభతో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులు కామారెడ్డి ఎంఎల్‌ఏ కాటిపల్లి వెంకటరమణా రెడ్డి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి ప్రథమ పురస్కారం అందుకోవడం ఆనందమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బీర్ల శ్రీనివాస్ రెడ్డి, రాజ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.